# కాపాడినోళ్లనే కాపాడుకుంటాం..

















### మంచిగైన ఎవుసం పాడైతది.. భూముల విలువ పడిపోతది

**కరెంటు లేకుంటే అరిగోస పడుతం.. మా బతుకులను మళ్లీ ఆగం చేసుకోం**

**కేసీఆరే కంటికి రెప్ప.. కడుపున వెట్టుకొని కాసుకుంటున్న బీఆర్ఎస్ వెంటే ఉంటం**

**స్పష్టం చేస్తున్న రైతులు, ప్రజలు**

*నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, నవంబర్ 29 : 'సావునోట్లె తల్కాయవెట్టి తెలంగాణ తెచ్చిన కేసీఆరే, తెలంగాణకు ఏంగావాల్నో ఆలోచించి పనులుజేత్తాండు. నాడు పడావువడ్డ ఎవుసాన్ని పచ్చగజేసిండు. కాంగ్రెస్ పాలనల సుక్కనీళ్లు లేక ఎంతేడ్శినం.. నీళ్లు లేక భూములు ఇడిశిపెట్టి ఎంత గోసపడ్డం.. నాడు భూములకు విలువుండెనా? అప్పులు కట్టలేక అడ్డికిపావుశేరు లెక్క అమ్ముకున్నం.. మళ్ల ఆ రోజులు రావద్దు' అంటున్నారు రైతులు. తమను కంటికి రెప్పలా కాపాడుతున్న కేసీఆర్ వెంటే ఉంటామని స్పష్టం చేస్తున్నారు. కాంగ్రెస్‌ల ఒక్కో నాయకుడు ఒక్కో తీరుగ మాట్లాడుతున్నడని, ఆ పార్టీని నమ్మే పరిస్థితి లేదని చెబుతున్నరు. కేసీఆర్ ఎంతో కష్టపడి ఇంత మంచిగ చేసిన వ్యవసాయాన్ని మళ్లీ పాడుచేసుకోబోమని తేల్చి చెబుతున్నారు. ఇప్పడే రైతుల చేతిల్లో నాలుగు పైసలు కనవడుతున్నయని, భూముల ధరలు పెరిగి మొఖం తెలివైందని, రేవుకు వచ్చిన బతుకులను ఆగం చేసుకుంటమా అని అంటున్నరు. కాంగ్రెస్ పాలన అంటే చీకటి రోజులని, వాటిని మళ్లీ తాము కోరుకోవడం లేదని స్పష్టం చేస్తున్నారు. వాళ్లు అబద్ధాలు చెప్పి కర్ణాటకలో అధికారంలోకి వచ్చారని, అక్కడ అమలుకాని హామీలు ఇక్కడ ఎట్ల చేస్తరని ప్రశ్నిస్తున్నరు. రేవంత్‌రెడ్డి అంటున్నట్లు మూడు గంటల కరెంటుతోని ఎవుసం ఎట్లజెయ్యాల్నో ఆయనకే తెలువాలె అని ఎద్దేవా చేస్తున్నారు. 10హెచ్‌పీ మోటర్లు పెట్టి ఎవుసం చేస్తే భూముల నీళ్లు ఆగుతయా అని ప్రశ్నిస్తున్నారు. రెండు, మూడు ఎకరాలున్న రైతులకు 10హెచ్‌పీ మోటర్లు అవసరమా అని, అంత ఖర్చు ఎవరు పెడుతారని అడుగుతున్నారు. ఇప్పడున్న పరిస్థితికి 24గంటల కరెంటే మేలని, రైతులు తమకు ఎప్పడు అవసరం, వీలు ఉంటే అప్పడు పొలాలకు నీళ్లు పెట్టుకుంటున్నారని, ఇప్పడే ప్రశాంతంగ ఉన్నామని చెబుతున్నారు. ధరణితోని ఏ లొల్లి లేకుండ భూ సమస్యలు తీరుతున్నాయని, దాన్ని తీసేసి కౌలుదారు కాలమ్ పెడితే ఊళ్లలో మళ్లీ రోజూ కొట్లాటలే ఉంటాయని అంటున్నారు. పట్వారీలు, దళారీల రాజ్యం వస్తే రైతులు గోస పడుతారని, ఇప్పడున్న వ్యవస్థనే బాగుందని చెబుతున్నారు. రైతుల బాగోగులు కోరి పెట్టుబడి సాయం, సబ్సిడీ పనిముట్లు, 24గంటల కరెంటు, పుష్కలంగా సాగునీళ్లు ఇస్తున్న బీఆర్ఎస్ వెంటే తామంతా ఉంటామని కుండబద్దలు కొడుతున్నారు.*

## కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు తప్పవు..



స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 29 : ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి ఓటు వేస్తే మన కంట్లో మనమే పొడుచుకున్నట్లు అయితది. ఎన్నికలు కూడా ఇంకా పూర్తి కాలేదు. అప్పుడే రైతు బంధు విషయంలో టీ–పీ సీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాటలు మారుస్తున్నాడు. ముందుగా రైతుకు, కౌలు రైతుకు రైతుబంధు ఇస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి రైతుకు గాని, కౌలు కైతుకుగాని ఎవరికో ఒక్కరికే ఇస్తామని మాట మార్చడం సిగ్గుచేటు. రేవంత్‌రెడ్డికి నిజంగా రైతుల మీద ప్రేమ ఉన్నా, వ్యవసాయంపై అనుభవం ఉన్నా ఇలా మాట మార్చడు. ఇప్పుడే మాట మారిస్తే రేపు ఆరు గ్యారెంటీలు అటకెక్కుతాయి. పదేళ్ల కాంగ్రెస్ పాలనలో పడ్డ కష్టాలను రైతుల ఇంకా మరిచి పోలేదు. దేశానికి అన్నం పెట్టే రైతును ఆగం చేయాలని చూసే కాంగ్రెస్ పార్టీకీ ఓటు ద్వారా బుద్ధి చెప్పడానికి రైతులు ఒక్కరే కాదు, రాష్ట్ర ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించి రైతు కుటుంబాల్లో వెలుగు నింపుతున్న కేసీఆర్‌కు, గులాబీ పార్టీకీ రైతులు అండగా ఉన్నారు. మూడోసారి కేసీఆర్‌ను సీఎం చేయడానికి సిద్ధంగా ఉన్నారు.

**–కుంభం కుమార్, రైతు, స్టేషన్ ఘన్‌పూర్**

## 'ధరణి' తోనే భూములకు రక్షణ



కొడకండ్ల, నవంబర్ 29 : రైతన్నలకు మేలు చేసేలా సీఎం కేసీఆర్ సారు ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చారు. దీంతో భూములు కొన్నవారు, అమ్మినవారు వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. పదేళ్ల క్రితం లాగా ఇబ్బందులు లేవు. రైతుబంధు డబ్బులు కూడా మంచిగ వస్తున్నయి. ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు ధరణి తీసేస్తం అంటున్నరు. ప్రజలు దీనిని వ్యతిరేకిస్తరు. ఈ ఎన్నికల్లో ఆ పార్టీ నాయకులకు రైతులు గుణపాఠం చెబుతరు. కారు గుర్తుకు ఓటు వేయాలి. 'ధరణి'ని కాపాడుకోవాలి. లేదంటే రైతలకు చాలా నష్టం జరుగుతది. ధరణి తీసేస్తే ఆగం అయినట్టే. కాంగ్రెస్ నాయకులకు అవగాహన లేకపోగా అధికారం కోసం పెత్తనం చేస్తున్నారు. ఈ సారి ఎన్నికల్లో మళ్లీ కేసీఆర్ సారును, బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలి.

**–అనపురం మధు, రైతు, పాకాల**

## ధరణి తీసేస్తే ఆగమవుడే..



రఘునాథపల్లి, నవంబర్ 29 : కాంగ్రెసోళ్లు ధరణి పోర్టల్ తీసేస్త మంటున్నరు. తప్పిదారి వాళ్లు వస్తే మళ్లీ పాత కథే అయితది. ఆఫీసుల చుట్టూ తిరుగుడు తప్పది. ఇప్పుడు ధరణితోనే పత్రాలు భద్రంగా ఉంటాయి. రైతులకు రైతుబంధు పైసలు పడతాన్నయ్. అదేకాకుండా రైతు చనిపోతే రూ.5 లక్షలతో అదుకునే రైతుబీమా సౌకర్యం ఉన్నది. ఇది కుటుంబానికి ఎంతో భరోసాగా ఉంటది. ధరణి పోతే ఇవన్ని ఎట్లా వస్తయ్.. కౌలుదారు, అనుభవదారు కాలం మళ్లీ పెడితే ఇప్పుడు పెరిగిన రేట్లు మారుతయ్. అదే ధరణి ఉంటే ఒక్కటే డిజిటల్ పట్టా పాస్ బుక్కు ఒకే రేటుకు అమ్ముకునేట్లుగా రైతుకు సమన్యాయం జరిగేలా ఉంటుంది. కాలం పేరుతో విభజిస్తే కాస్తులో ఉన్న రైతులపై పట్టాదారుల పెత్తనం మళ్లీ మొదలవుతది. పట్టాదారుగా రైతులు మార్చుకునేందుకు మళ్లీ ఆఫీసులు చుట్టూ చెప్పులు అరిగేలా తిరగాలె. పైరవీలకు పైసలియ్యాలె. మళ్లీ ఎనుకటి లెక్క గోస పడాలె. అందుకే ధరణి, బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటేనే రైతులకు భరోసా ఉంటది.

**–పార్నంది కొమురయ్య, రైతు, అయ్యవారిగూడెం**

## కాంగ్రెస్‌కు పుట్టగతులుండవ్..



జఫర్‌గఢ్, నవంబర్ 29 : రైతుల పెట్టుబడి సాయం రైతుబంధు రాకుండా అడ్డుకున్న కాంగ్రెస్‌కు పుట్టగతులుండవు. రైతుల నోటికాడి ముద్దను అడ్డుకున్న కాంగ్రెస్‌కు రైతుల ఉసురు తగులుతది. ధరణిని ఎత్తివేయాలని ప్రకటించడం, రైతులకు లబ్ధి చేకూర్చే పంట పెట్టుబడి రైతు బంధును అడ్డుకోవడం చూస్తుంటే రైతుల కోసం కాంగ్రెస్ చేస్తున్న కుట్రలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నయ్. కౌలుదారులు, రైతుల మధ్య చిచ్చు పెట్టేందుకు కాంగ్రెస్ నేతల తెలంగాణలో ప్రయత్నిస్తున్నరు. కాంగ్రెస్ మాటలను రైతులు ఎవ్వరూ పట్టించుకోకుండా ఓట్లతోనే తగిన గుణ పాఠం చెప్పాలె.

**–బోరగాని గోపాల్, రైతు, జఫర్‌గఢ్**

## కాంగ్రెస్ అంటే దళారుల రాజ్యం



## కరెంటు ఉండాలంటే.. కాంగ్రెస్ రావొద్దు..

కొడకండ్ల, నవంబర్ 29: రాష్ట్రంలో కరెంటు సక్కగా ఉండాలంటే కాంగ్రెస్ రావొద్దు, తెలంగాణ వచ్చినప్పటి నుంచి కరెంటు వ్యవస్థ బాగయింది. పదేళ్ల క్రితం రాష్ట్రంలో కరంట్ సమస్య తీవ్రంగా ఉండేది. రాత్రిపూట బావుల వద్దకు వెళ్లి రైతులు నానా కష్టాలు పడేవారు. పాములు, తేళ్లు కుట్టి అనేక మంది చనిపోయారు. తెలంగాణ రాష్ట్రం వచ్చినంకనే కరెంట్ బాధలు పోయినవి. 24 గంటలు ఉచితంగా కరంటు వస్తుండడంతో వ్యవసాయం బాగుపడింది. కానీ కాంగ్రెసోళ్లు వస్తే మాత్రం చిమ్మచీకట్లు తప్పవు. మళ్లీ పటేలు, పట్వారీల పాలన తెస్తరు. అందుకే రైతులంతా జాగ్రత్తగా ఉండాలి. కారు గుర్తుకు ఓటెయ్యాలి. తెలంగాణ సర్కారును మళ్లీ తెచ్చుకోవాలి.

**–ఎం రమేశ్, లక్ష్మక్కపల్లి, కొడకండ్ల**

## ఊర్నిండా భూముల పంచాయతీలే మోపైతయ్..



దేవరుప్పుల, నవంబర్ 29 : ధరణి తీసేస్తమని కాంగ్రెస్ పార్టీ నాయకులు అంటుండ్రు, గవర్నమెంట్ మారి ప్రతి సారీ పాలసీలు మారుతయా..? కాంగ్రెస్ నాయకులవి తలతిక్క మాటలు. ధరణి తీసేస్తే ఊర్నిండ పంచాయతీలే మోపైతయ్. రైతులు వ్యవసాయాలు వదలిపెట్టి పెద్దమనుషుల చుట్టూ కోర్టుల చుట్టూ తిరుగుడే సరిపోతది. ధరణితోని పట్టాదాకు మేలు జరుగుతుంది. ధరణి ఊడబీక్తె గందరగోళమే. మళ్లీ కార్యాలయాలు సైరవీకారులతో జిబజిబ ఉంటయ్. పైరవీకారులు, దళారులు రాజ్యమేలులుతరు. ధరణితోని వాళ్లంతా తహసీల్దార్ కార్యాలయం మెట్లు ఎక్కకుండా అయ్యింది. ధరణి రైతుకు వెన్నుదన్ను. భరోసా నిస్తుంది. వన్ పర్సెంట్ రైతులకు కొద్ది ఇబ్బంది అయితుండొచ్చు. దానికి పరిష్కారం ఆలోచించాలి. ధరణి తీసేస్తా అంటే 99 శాతం రైతులు వ్యవతిరేకిస్తరు. కాంగ్రెస్ నాయకులవి తెలివితక్కువ మాటలు. మళ్లీ సోలా నంబర్ ఖానా పెడితే రైతులెవ్వరు కౌలుకు ఇతరులకు ఇయ్యరు. ఖాస్తు ఖానా పెడితే గందరగోళమైతది. అయినా కాంగ్రెస్ వచ్చేదీలేదు, సచ్చేదీలేదు.

**– బిళ్ల యాదవరెడ్డి, రైతు, రిటైర్డ్ టీచర్, కామారెడ్డిగూడెం**

## వ్యవసాయంపై రేవంత్‌కు అవగాహన లేదు



జనగామ రూరల్, నవంబర్ 29 : వ్యవసాయంపై రేవంత్‌రెడ్డికి రవ్వంత కూడా అవగాహన లేదు. కాంగ్రెస్ హయాంలో రాత్రిపూట కరెంట్‌తో చాలా ఇబ్బందులు పడ్డాం. పాములు, తేళ్లు కరిచి రైతులు చనిపోయారు. బావికాడికి పోతే కరెంట్ ఎప్పుడు వస్తుందో తెలిసేది కాదు. వేసిన పంటలు నీరు అందక ఎండిపోయేవి. రేవంత్‌రెడ్డి 3గంటల కరెంట్ సరిపోతుందని అంటుండు. మూడు గుంటల మడి కూడా సరిగా పారదు. కేసీఆర్‌కు రైతుల బాధలు తెలిసినోడు కాబట్టి రైతులకు పంట పెట్టుబడి ఇస్తుండు. రైతులు మరణిస్తే రైతుబీమా అందిస్తుండు. ఇన్నేళ్లు ఎవుసం చేస్తున్న మాకు తెల్వదా ఇప్పుడున్న మోటర్లతో మాకేమైనా ఇబ్బంది అవుతుందని ఆయనకు చెప్పామా. ఇప్పుడు నాణ్యమైన విద్యుత్ నిరంతరం వస్తుంది. బోర్లు, బావులు పారేటట్లు చెరువులు, కాల్వల ద్వారా గోదావరి జలాలు వస్తున్నాయి. రైతులకు ఇబ్బంది లేదు.

**–ఆవుల కృష్ణారెడ్డి, రైతు పెంబర్తి**

## రైతు బతుకుకు భరోసా 'ధరణి'



బచ్చన్నపేట, నవంబర్ 29 : ఒకప్పుడు ఊళ్లల్లో భూముల కోసం కొట్లాటలు, పంచాయతీలు అయ్యేది. అన్నదమ్ములు అని చూసుకోకుండా తలలు పగులగొట్టుకుని పోలీస్‌స్టేషన్లకు పోయేది. చివరకు కోర్టుల వరకు వెళ్లేది. తెలంగాణ వచ్చినంక కేసీఆర్ హయాంలో ధరణి పోర్టల్ తెచ్చి రైతుకు భూమిపై పూర్తి భరోసా ఇచ్చిండు. ఎవరి పాసుపుస్తకాలు వారికే అయినయ్, ప్రతి ఏడాదికి రెండుసార్లు రైతుబంద్ ఎవరి ఖాతాలో వారికే టింగ్ టింగ్‌మని పడుతున్నయ్. ఇక పంచాయతీలు బంద్ అయినయ్. మల్ల పాత రోజులు కావాలంటే కాంగ్రెస్ ఓటెయ్యాలే.. లేదు. ఇప్పుడే కేసీఆర్ సర్కార్‌లోనే రైతు క్షేమంగా ఉన్నాడనుకుంటే కారుగుర్తుకే ఓటెయ్యాలి. కాంగ్రెస్ వస్తే ధరణిని బంగాళాఖాతంలో వేస్తారట. పాత పద్ధతి తెస్తారట. పటేల్ , పట్వారీ వ్యవస్థతో ఎన్నో ఏళ్లుగా బాధలు పడ్డం. పైసలు ఇచ్చినా పని కాలేదు. ఇప్పుడైతే. క్షణాల్లో భూముల క్రయవిక్రయాలకు సంబంధించి బచ్చన్నపేట తహసీల్‌లోనే నిమిషాల్లో భూములు రిజిస్ట్రేషన్ అవుతున్నాయి. వెంబడే పట్టా చేతికి వస్తుంది. అంతకన్నా ఎక్కువ ఏం కావాలే రైతుకు. పని చేసే సర్కారుకు వెన్నుదన్నుగా నిలుద్దాం. కారుగుర్తుకు ఓటేద్దాం. మూడో సారి సీఎంగా కేసీఆర్ సార్‌ను గెలిపిద్దాం. మన బతుకులు బాగు చేసుకుందాం.

**– గుర్రాల సోమయ్య, నాగిరెడ్డిపల్లి, బచ్చన్నపేట మండలం**

## కాంగ్రెసోళ్లు కరెంటును ఆగం చేస్తరు..



బచ్చన్నపేట, నవంబర్ 29 : పొరపాటున కాంగ్రెస్ మాటలు నమ్మి ఓటేస్తే ఇంత మంచిగా వచ్చే 24గంటల కరెంటును ఆగం చేస్తరు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో కరెంటు నిండుగా ఇచ్చినట్లు ఏ రాష్ట్రంలో లేదు. వారి మాటలు పుసుక్కున నమ్మితే మన కరెంటును కర్ణాటకు తరలిస్తరు. మనల్ని ఆగం చేస్తరు. మన బతుకులు ఆగం అయితయ్, మళ్లీ ఎవుసం పడావు పడ్తతి. ఉపాధిలేక తిరిగి పట్టణాలకు ఉపాధి కోసం వెళ్లే దుస్థితి నెలకొంటది. వాళ్లవి అన్ని దొంగ మాటలే. ఇప్పటికీ ఎన్ని మాటలు మార్చిండ్రు. రైతుబంధు కౌలుదారుకు ఇస్తే, భూ యజమానికి ఇవ్వరట. ఇదెక్కడి సోద్యం. ఇప్పుడిప్పుడే మనం ఆర్థికంగా బాగుపడుతున్నం. పంటలు సమృద్ధిగా పండిస్తున్నం. కుటుంబాలను మంచిగ వెల్లదీస్తున్నం. మరో ఐదేళ్లు కేసీఆర్‌ను సీఎం చేస్తే మన బతుకులు మరింత మెరుగుపడ్తయ్. రైతులు ఆలోచన చేయాలే. ఎవరు మన కోసం సాగునీళ్లు, నిండుగా కరెంటు, పంటలకు పెట్టుబడి ఇస్తుండ్రు. రైతు సచ్చిపోతే బీమా కింద రూ.5లక్షలు ఇస్తుండ్రో. ఊళ్లకు వచ్చి వడ్లు ఎవరు కొంటుండ్రో ఆలోచన చేయాలే.. ఓటు వెయ్యాలే. ఆదమర్చి కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కరెంటు కోసం రోడ్డెక్కి ధర్నాలు చేయాలే. సబ్‌స్టేషన్లు ముట్టడించాలే. ఇక అదే పని ఉంటది. ఎవుసం బంద్. రోడ్డు బతుకులు అయితయ్. మనకు అన్నం పెట్టేటోళ్లకు అండగా నిలుద్దాం.

**–గోల్కొండ యాదయ్య, రైతు, నాగిరెడ్డిపల్లి,**